# ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్

-వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన జనవాహిని

-సభ సక్సెస్ చేసిన గులాబీ సైన్యానికి ధన్యవాదాలు : మంత్రి సబితాఇంద్రారెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబర్ 23ప్రభాతవార్త :** వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చి మహేశ్వరం నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అంచనాలకు మించి స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసిన గులాబీ సైన్యానికి సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు. మేయర్, ఎంపీపీ, జడ్పిటిసిలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ డివిజన్, కార్పొరేషన్, మున్సిపాలిటీలు,మండల గ్రామ కమిటీల అధ్యక్షులు, కార్యవర్గాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యవర్గాలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు, సొసైటీ,మార్కెట, రైతుబంధు, చైర్మన్లు, అధ్యక్షులు, డైరెక్టర్లుకు ధన్యవాదాలు తెలిపారు. వర్షాన్ని సైతం పట్టించుకోకుండా వచ్చి చివర వరకు ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత,ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



# వార్త

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా హరివర్ధన్‌రెడ్డి

-ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసిసి తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు థాక్రే

**మేడ్చల్ జిల్లా ప్రతినిది నవంబరు 23, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) నూతన అధ్యక్షులుగా ఎస్.హరివర్ధన్‌రెడ్డి (జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్) నియమితులయ్యారు. ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు థాక్రే ఆయనను నియమిస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులుగా కొనసాగిన నందికంటి శ్రీధర్ మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ రాకపోవటంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి, డిసిసి అధ్యక్ష పదవికి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరటంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి ఖాళీ ఏర్పడింది. దీంతో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధిగ, జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్‌గ ఉన్న ఎస్.హరివర్ధన్‌రెడ్డి కూడ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవటంతో ఎస్.హరివర్ధన్‌రెడ్డికి డిసిసి నూతన అధ్యక్ష పదవిని కాంగ్రెస్ పార్టీ కట్టబెట్టింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి హరివర్ధన్‌రెడ్డికి దక్కటంతో పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అందరి "నోటా" అభ్యర్థుల మాట

- నవాబుపేట్ మండలంలో అభ్యర్థులపై ఓటర్ల పెదవి విరుపు
- ఎవరికి ఓటు వేయాలో తేల్చుకోలేక పోతున్న మండల ప్రజలు
- అభ్యర్థులపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న ఓటరు మహాశయులు

**వికారాబాద్,నవంబర్ 23, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరూ మంచి వారు..ఎవరు చెడ్డ వారు..ఎవరు తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు అనే విషయాన్ని ఓటరు మహాశయులు తేల్చుకోలేక పోతున్నారు. అభ్యర్థుల గత చరిత్ర తిరిగేస్తే అసంతృప్తికరంగానే ఉండటంతో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో అనే సందిగ్దంలో నవాబుపేట్ మండల ప్రజలు ఉన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే ప్రధాన పార్టీల అభ్య ర్థులపై నవాబుపేట్ మండల వాసులు పెదవి విరుపుగానే ఉన్నారు. అభ్యర్థుల పై ఓటరు మహాశయులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లాలోని నవాబుపేట్ మండలం 2009 సంవత్సరంలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా వికారాబాద్ నియోజకవర్గం నుంచి చేవెళ్ల నియోజకవర్గంలో విలీనం చేయడం జరిగింది. నవాబుపేట్ మండలం వికారాబాద్ జిల్లాలో ఉన్నప్పటికీ చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని ఓ మండలంగా కొనసాగుతుంది. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నవాబుపేట్ మండలంతో పాటు, శంకర్‌పల్లి, చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్ మండలాలు ఉన్నాయి. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో 2,53,972 మంది ఓటర్లు ఉన్నారు. నవాబుపేట్ మండలంలో 35,878 మంది ఓటర్లు ఉండగా, పురుషులు18,192 మంది, 17,686 మహిళా ఓటర్లు ఉన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిపై నియోజకవర్గంలో ప్రజాభిప్రాయం ఎలా ఉన్నా నవాబుపేట్ మండలంలోని ఓటర్లు మాత్రం పెదవి విరిస్తున్నారు. ఏ అభ్యర్థి గత చరిత్ర చూసిన సంతృప్తికరంగా లేకపోవడంతో మండల ప్రజలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

### -బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు లోకల్ సెంటిమెంటు కలిసొచ్చేనా...?

బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య స్వగ్రామం నవాబుపేట్ మండలం చించల్‌పేట్ గ్రామం. స్థానికుడనే అవకాశం కాలె యాదయ్యకు కలిసొస్తుందని పలువురు మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యాదయ్య 2014 లో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం పై సుమారు 700 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అప్పట్లో నవాబుపేట్ మండలం నుంచి మెజార్టీ ఓట్లు తగ్గాయని, మండల ప్రజలపై ఎమ్మెల్యే యాదయ్య పెదవి విరుపుగా ఉండే వారు. తదనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్లల్లో మండలంలో అభివృద్ధి మండల ప్రజలు ఆశించిన స్థాయిలో జరుగలేదని, ముఖ్యంగా వికారాబాద్, ఎక్‌మామిడి-నవాబుపేట్ ప్రధాన రోడ్డు మార్గం ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై కాస్తా మండల ప్రజలు పెదవి విరుపుగా ఉన్నారు. ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ పాలన చేస్తున్నారనే విమర్శలు సైతం ప్రతిపక్ష పార్టీలకు అస్త్రంగా మారాయి. ఎమ్మెల్యే యాదయ్య సతీమణి జయమ్మ నవాబుపేట జడ్పీటీసీగా, కోడలు భవానీ నవాబుపేట ఎంపీపీగా, కుమారుడు శ్రీకాంత్ మొయినాబాద్ జడ్పీటీసీగా పదవులు అనుభవిస్తున్నారు. దీంతో యాదయ్య కుటుంబ పాలన చేస్తున్నారని, పదవులన్నీ యాదయ్య ఇంటిలోనే ఉన్నాయంటూ అసమ్మతి నాయకులు సైతం పెదవి విరుస్తున్నారు. మండలంలోని ప్రధాన సమస్యలైన ముభారక్‌పూర్ బ్రిడ్జి, చించల్‌పేట్ బ్రిడ్జి పనులు యాదయ్య హయాంలో పూర్తి కావడంతో కాస్తా కలిసొచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే యాదయ్య నవాబుపేట్ మండల వాసి కావడంతో లోకల్ సెంటిమెంటు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గెలిపిస్తాయంటూ గెలుపు ధీమాలో ఉన్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

### -భీంభరత్‌కు కాంగ్రెస్ ఊపు కలిసొచ్చేనా...?

కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్ పై నవాబుపేట్ మండల ప్రజలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. భీం భరత్ షాబాద్ మండలం నారెడ్లగూడ వాస్తవ్యుడు. తొలిసారి చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగారు. భీంభరత్‌పై కేసులు ఉన్నట్లు అభియోగాలు ఉండటంతో ప్రత్యర్థులకు ఇవే విమర్శనాస్త్రాలుగా మారాయి. నవాబుపేట్ మండల ప్రజలు మాత్రం వేరే మండలానికి చెందిన వ్యక్తి అని, స్థానికేతరుడు. కేసుల అభియోగంపై పెదవి విరుపుగా ఉన్నట్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కు అనుకూల పవనాలు ఉండటంతో భీంభరత్ ఖచ్చితంగా గెలుపొందుతారనే గెలుపు ధీమాలో ఉన్నట్లు మరికొందరు వారి అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు.



నవాబుపేట్ మండల ముఖ చిత్రం

### -గతంలో చేసిన అభివృద్ధి రత్నంకు కలిసొచ్చేనా...?

ప్రస్తుతం చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల బరిలో బీజేపీ తరపున మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం పోటీలో ఉన్నారు. 2009 లో టీడీపీ నుంచి కె.ఎస్.రత్నం చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. నవాబుపేట్ మండలంలోని గంగ్యాడ, ఇతర గ్రామాల ప్రజలకు మూసీ నది ప్రవాహం పెద్ద సమస్యగా ఉండేది. కేంద్ర మంత్రి స్వర్గీయ జైపాల్‌రెడ్డి ఉన్న సమయంలో ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం గంగ్యాడ వద్ద ఉన్న మూసీనదిపై బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేశారు. బ్రిడ్జి నిర్మాణ సమయంలో నది పరివాహక ప్రాంతాల రైతులు బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకుంటే వారికి నచ్చచెప్పి బ్రిడ్జి నిర్మించేందుకు ఎంతగానో కృషి చేశారు. అదేవిధంగా గుబ్బడిఫత్తెపూర్, ఆర్కతల-యావపూర్, పులిమామిడి-లింగంపల్లి బ్రిడ్జి పనులు సైతం కె.ఎస్.రత్నం హయాంలో చేయడం జరిగింది. దీంతో నవాబుపేట్ మండల వాసులు కె.ఎస్.రత్నం ను ఆదరిస్తారని పలువురు పేర్కొంటున్నారు. రత్నం స్వగ్రామం మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామం కావడంతో నవాబుపేట్ మండలవాసుల్లో మాత్రం స్థానికేతరుడు అనే వాదన ఉన్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులపై ఏదో ఒక కారణంతో నవాబుపేట్ మండల ఓటర్లు పెదవి విరుపుగానే ఉన్నట్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొంతమంది యువ ఓటర్లు నోటా ఓటు వేస్తామని బహిరంగంగా చెప్పేస్తున్నారు. ఈ ముగ్గురు అభ్యర్థులలో ఎవరూ మంచివారు..ఎవరూ నవాబుపేట్ మండలాన్ని అభివృద్ధి పరుస్తారో బేరీజు చేసుకుని ఏ అభ్యర్థికి పట్టంకడతారో కొన్నాళ్లు వేచి చూడాల్సిందే.

# వెలవెలబోయిన రోహిత్‌రెడ్డి ప్రచారం

-ప్రచారంలో ఆశించినంత జనాలు రాకపోవడంతో అసంతృప్తి



**బషీరాబాద్ నవంబరు23,ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో ఆశించినంత జనాలు లేకపోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అసంతృప్తి చెందారు.గురువారం బషీరాబాద్ మండల పరిధిలోని కంసాన్‌పల్లి,గొట్టిగఖుర్ధ,గొట్టిగా కలాన్, బద్లాపూర్,బద్లాపూర్ తండా,కుప్పన్ కోట్ ఆయా గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో ఆయా గ్రామాల్లో జనాలు పెద్దగా లేకపోవడంతో రోహిత్ రెడ్డి ఆయా గ్రామ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాలల్లో నాయకులు గట్టిగా ప్రచారాలు చేయాలని సూచించారు.

# పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలి

## -జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

**వికారాబాద్,నవంబర్ 23, ప్రభాతవార్త:** పోలింగ్ విధులను సమిష్టి బాధ్యతతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై అదర్ ప్రిసైడింగ్ అధికారులకు (ఓపిఒ) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించిన సందర్భంగా ఏపిఓలకు ప్రక్రియపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ విధానంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధి నిర్వహణలో పనిచేసే అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ పోలింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఎలాంటి చిన్న తప్పు జరిగిన అందరూ బాధ్యులవుతారని, రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. మాక్ పోలింగ్ ప్రక్రియ చాలా ప్రాముఖ్యతతో కూడినదని, మాక్ పోల్ జరిగిన తర్వాత నిర్వహించిన అన్ని క్లియర్ చేసి పోలింగ్ ం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఎన్నికల పరిశీలకులు పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముందుగా మెరీనాట్ స్కూల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తున్న ఈవీఎం కమిషనింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ, డిహెచ్ఎస్ఓ చక్రపాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్తయ్య తదితరులు ఉన్నారు.



పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ అధికారుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

# ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 64 మద్యం బాటిళ్లు లభ్యం



ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్ సమిపంలో డంపు చేసిన 64 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీఆర్‌పిఎఫ్ నుండి జవహర్ నగర్ వెళ్లే దారిలో 64 మద్యం బాటిల్స్ డంపు చేయగా పోలీసులు కనుగొన్న సంఘటన గురువారం చోటుచేసుకుందని సీఐ మల్లయ్య తెలిపారు. సంఘటన వివరాలు ఎక్సైజ్ సీఐ మల్లయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎక్సైజ్ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు తనిఖీలు విస్తృతం చేయగా సీఆర్‌పిఎఫ్ నుండి జవహర్ నగర్ వెళ్లే దారిలో శివాలయం ప్రక్కన 64 మద్యం బాటిళ్లు ఉండగా పోలీసులు కనుగొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన మద్యం బాటిళ్లలో సిగ్నేచర్, అమెరికన్ ప్రిడ్, రిజర్వు విస్కి బాటిళ్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సీఐ మల్లయ్య తెలిపారు.

# చేవెళ్ల గడ్డపై బిజెపి గెలుపు ఖాయం

-బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం వెల్లడి



ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నంకు స్వాగతం పలుకుతున్న మహిళలు

**మొయినాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలంలో బిజెపి ప్రచారం జోరందుకుంది. ఎన్నికల్లో భాగంగా బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా చేవెళ్ల బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం గురువారం నాడు పలు గ్రామాలను సందర్శించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటికి పరిష్కార మార్గం చూపుతానని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మార్పీఎస్ మద్దతు తమ పార్టీకి కొండంత బలాన్ని ఇచ్చిందని అన్నారు. అంబేద్కర్ ఫలాలు ప్రతి ఒక్కరికి సమానంగా అందాలని ఆయన కలలు కన్నాడని, ఆ ఆశయాన్ని ఇప్పుడు నరేంద్రమోడీ నెరవేర్చబోతున్నారని అన్నారు. చేవెళ్ల ప్రజలు తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాదిగలకు ఎక్కువ టికెట్లు ఇచ్చింది బిజెపి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి అధిష్టానం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. బహుజనులంతా ఈసారి బిజెపికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సిఎం నగర్ గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, దళిత మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, మొయినాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, మండలంలోని బిజెపి జిల్లా స్థాయి నాయకులు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచ్‌లు, స్వచ్ఛందంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షా

-రాష్ట్ర పోలీస్ ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా -పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 23, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌ను ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా గురువారం సందర్శించారు. ఆయనకు జిల్లా కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగ ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిర్వాహణ ఏర్పాట్లపై ఆయన కలెక్టర్ గౌతమ్. సైబరాబాద్ కమిష నర్ స్టీఫెన్‌రవీంద్ర, జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు ఎస్కె జైన్, పూర్వాగార్గ్, అమన్‌మిట్టల్, పోలీస్ పరిశీలకులు నేహాయాదవ్‌లతో ఆయన భేటి అయ్యారు. ఈ సందర్భంగ సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగ రాష్ట్ర పోలీసు ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా పాల్గొనటంతో జిల్లా కలెక్టర్ గౌతమ్ ఎన్నికల నిర్వాహణకు సంబందించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల ఏర్పాట్లను ఆయనకు వివరించారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 126మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారని, జిల్లాలో 2,439పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఐదు మహిళా పోలింగ్ స్టేషన్ల చొప్పున నియోజకవర్గానికి ఐదు చొప్పు మోడల్ పోలింగ్ స్టేషన్లు 25 ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నామని, సి.విజిల్ ద్వార 315పరిష్కారం చేయటం జరిగిందన్నారు. జిల్లాలో 80ఏళ్ల వయస్సు గల వయోవృద్ధులకు, 40శాతం అంగవైకల్యంపై ఉన్న వారికి ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ద్వార ఓటు హక్కును కల్పించటం జరుగుతుందన్నారు. 1070మంది జిల్లా వ్యాప్తంగ ఇంటి నుంచి ఓటు వేయటానికి ధరఖాస్తులు చేసుకున్నారని, బృందాలను పంపి ఓటు వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికలు స్వేఛ్ఛాయుత వాతావరణంలో జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికలకు సంబంధించి, పోలింగ్, కౌంటింగ్‌లకు సంబంధించి ఏర్పాట్లను ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల నిర్వాహణపై సమీక్షించిన రాష్ట్ర పోలీస్ ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు దీపక్ మిశ్రా,పాల్గొన్న కలెక్టర్ గౌతమ్, తదితరులు

# ఎన్నికల ప్రచారానికి వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదానికి గురైన మహిళ

-తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం

-డబ్బుల కోసం వెళ్లి ప్రాణం మీదికు....

**శామీర్‌పేట, నవంబరు 23, ప్రభాతవార్త :** తుర్కపల్లి గ్రామానికి చెందిన ఊరడి బుచ్చమ్మ అనే మహిళ ఆ గ్రామంలో జరిగిన బిఆర్ఎస్ రోడ్‌షో మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సిహెచ్ మల్లారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని రోడ్డు దాటుతుండగ రోడ్డు ప్రమాదానికి గురై గాయాలపాలైనట్లు స్థానికులు పేర్కొన్నారు. బుధవారం రాత్రి శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. తుర్కపల్లి గ్రామానికి చెందిన ఊరడి బుచ్చమ్మ రోడ్డు దాటుతుండగ ఒక బైక్ అతివేగంగ వస్తూ ఆమెను ఢీకొనటంతో తీవ్రగాయాలు కావటంతో వెంటనే చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి రోడ్‌షో ఎన్నికల ప్రచారం తరువాత స్థానికంగ ఉన్న బాలాజీ పంక్షన్‌హాల్ లోపలికి మహిళలు అందరు రావాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులు సూచించటంతో ఆమె కూడ తోటి మహిళలతో పాటు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అయితే బిఆర్ఎస్ నాయకులు డబ్బులు రోడ్‌షోలో పాల్గొన్న వారికి పంపిణీ చేస్తున్నట్లుగ సమాచారం అందటంతో ఆమె కూడ తోటి మహిళలతో వెళ్లినట్లు స్థానికులు పేర్కొన్నారు. అయితే ఆ మహిళ డబ్బులు తీసుకుని తుర్కపల్లి రాజీవ్ రహదారి పక్కనే ముందు ఉన్న బాలాజీ పంక్షన్‌హాల్ నుంచి బయటకు వచ్చి రాజీవ్‌రహదారి దాటుతుండగ ఓ బైక్ ఆమెను ఢీకొనటంతో కాలుకు, చేతికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు పేర్కొన్నారు. తీవ్రగాయాలకు గురైన ఊరడి బుచ్చమ్మ ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారికి డబ్బులు ఇస్తారని వెళ్లి తీరా ఆ మహిళ రోడ్డు ప్రమాదంకు గురై ప్రాణం మీదికి తెచ్చుకున్న సంఘటన చోటుచేసుకోవటం అందరిని కలవరపర్చింది. శామీర్‌పేట మండలంలో ఈ విషయం చర్చనీయాంశంగ మారింది.



బిఆర్ఎస్‌ను గెలిపించాలని రైతులను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

## రైతు బాంధవుడు సిఎం కెసిఆర్

**ఎమ్మెల్యే కెపి వివేకానంద**

**పేట్ బషీరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :** 129 సూరారం డివిజన్ షాపూర్‌నగర్ రైతుబజార్‌లనో గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భగీరథ ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టి నాడు బీడు బారిన భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు సీఎం కెసిఆర్ అని అన్నారు. వారు చేపట్టిన చర్యలతో సస్యశ్యామలంగా మారిన తెలంగాణాలో పంటలు, కూరగాయలు పండుతూ నేడు రాష్ట్రం దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. షాపూర్‌నగర్ రైతు బజార్ అభివృద్ధి కొరకై ఇప్పటికే 2.50కోట్లతో రెండు భారీ షెడ్లు, సీసీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ వంటి సమస్యలకు నిధులు మంజూరయ్యాయని, అతి త్వరలో ఈ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. రైతుల కోసం, రైతు బాగు కోసం ఇంతలా ఆలోచించే అభివృద్ధి చేసే నాయకుడు సీఎం కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్‌పై ఓటు వేయాలని కోరారు.

**ఉర్సు ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద**

129 సూరారం డివిజన్ షాపూర్‌నగర్ రైతుబజార్ వద్ద జరిగిన కార్యక్రమంలో హజ్రత్ జిందా షా మదర్ ర.ఆ.భిల్లా 105వ వార్షిక ఉర్సు ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు మధుమోహన్, సిద్ధిక్, ఫెరోజ్, చోటు బాబా, అమీర్ అలీఖాన్, మోయిజ్, అన్ను మధు పాల్గొన్నారు.

## కెసిఆర్ తెలంగాణకు చేసిందేమి లేదు..

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్**



ప్రచారంలో పాల్గొన్న బండి రమేష్

**కూకట్‌పల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో నిలిచేది గెలిచేది కాంగ్రెస్ అని ఇంటింటికి ప్రచారంలో బండి రమేష్ వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమాదేవి సతీ సమేతంగా అయ్యప్పస్వామి గుడిలో పూజలుచేసి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఇంటింటికి ప్రచారం చేశారు. కూకట్‌పల్లి డివిజన్‌లో చేపట్టిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఘనస్వాగతం పలికి అభినం దించారు. మహిళలు మంగళహారతులతో దీవించారు. యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ నేతకు మద్దతుగా తరలివచ్చారు. అనంతరం బండి రమేష్ మాట్లా డుతూ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బిఆర్ఎస్ పాలన అవసరమా అంటూ ప్రజలను అడిగారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తాన నడం, మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కెసిఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్యంశ్రీరంగం, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నాగరాజు, మహిళా నాయకులు రమాదేవి, సరోజిని, కవిత, రమేస్, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



లాలాపేట్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న పద్మారావుగౌడ్

**డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్**

**తార్నాక, నవంబర్ 23 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజక వర్గంలో హెల్త్‌సెంటర్ల నిర్మాణం, జూనియర్ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించానని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి పద్మారావుగౌడ్ డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి తార్నాక డివిజన్‌లో విస్తృతంగా పర్యటించి ఓటును అభ్యర్థించారు. అభ్యర్థి పద్మారావుగౌడ్ ఇంటింటికి తిరుగుతూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మాణికేశ్వరీనగర్ బస్తీలో ఎలాంటి సమస్య ఎదురైనా ఆసుపత్రిని నిర్మించి తీరుతామన్నారు. ఆసుపత్రి స్థలం కోసం ఇప్పటికే ఓయూ కౌన్సిల్లో మినిట్స్‌లో పెట్టినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మాణికేశ్వరీనగర్ బస్తీ నుంచి సితాఫల్ మండికి ఆర్‌యూబీ నిర్మాణం చేస్తామని చెప్పారు. ఇప్పటికే తుకరాంగేట్ ఆర్‌యూబీ నిర్మించామని, మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణం, స్మిమ్మింగ్‌పూల్ నిర్మాణం, ఆసుపత్రుల నిర్మాణం చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా సితాఫల్ మండి డివిజన్ తెదేపా అధ్యక్షుడు జీ.వీ కృష్ణ నేతృత్వంలో తెదేపా కార్యకర్తలు పద్మారావు గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, నాయకులు వంజరి ముత్తయ్య, సునిల్ ముదిరాజ్, కృష్ణ స్వామి, వేణుగోపాల్ రెడ్డి, స్టాలిన్, రాజేష్ వైష్ణవ్, స్మిత కోటేష్, వార్డు మెంబర్ యాదగిరి, గుండెల్లి మధుకర్, వంజరి వెంకటేష్, శివ,సాగర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కులగణన చేపట్టే కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు

**సైఫాబాద్, నవంబరు 23 ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాలలో కులగణన చేపట్టి బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని పెంచుతామనే పార్టీకే బిసిల మద్దతు ఉంటుందని ఆల్ ఇండియా ఓబిసి రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ, ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్ ప్రకటించారు. బీహార్ రాష్ట్రంలో కులగుణన చేసి ఎస్సీ, ఎస్టీ,బిసిల రిజర్వేషన్‌లను 65 శాతానికి పెంచడం ఒక చారిత్రాత్మక ఘట్టమని దీనిని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో కులగణన చేపట్టి రిజర్వేషన్‌లు పెంచాల్సిన బాధ్యత రానున్న ప్రభుత్వంపైన ఉందని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు ఓబిసి డిక్లరేషన్‌ను ఆవిష్కరించారు. బిజెపి రెండు నాల్కుల దోరణి అవలింబిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా కాంగ్రెస్‌పార్టీకే రాష్ట్రంలోని కోట్లాది మంది బిసిల ఓట్లు

# ఓట్లు తప్ప సమస్యలు పట్టించుకోని ప్రతిపక్షాలు

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త :** కాంగ్రెస్, బీజేపీలకు ప్రజల ఓట్లు కావాలి తప్ప సమస్యలను పట్టించుకోరని సనత్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ బోయిగూడలోని మసీద్ వద్ద ముస్లింలు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే వారికి ప్రజలు గుర్తుకువస్తారని ధ్వజమెత్తారు. 55 సంవత్సరాలపాటు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందో చెప్పగలరా అని ప్రశ్నించారు. తిరిగి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లకోసం వస్తున్నారని అన్నారు. సిఎం కేసీఆర్ నాయకత్వంలోని ముస్లింల అభివృద్ధికి పలు కార్యాక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత, జిలానీ, ఉమర్, ఇషాక్, ఇజాజ్, తాహేర్, ఖాజా, ఖురేషీ, ఆయూబ్, వహీం పాల్గొన్నారు.

**మళ్లీ అధికారంలోకి వస్తాం...**

**బేగంపేట నవంబరు 23, ప్రభాతవార్త :** మళ్లీ అధికారంలోకి వస్తాం, అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగిస్తామని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ లోని కాచిబౌలి, గైదిన్‌బాగ్, నల్లగుట్ట టుబాకో బజార్, కటిక బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్షం కురుస్తున్నా తలసాని తన ప్రచారాన్ని కొనసాగించారు.అడుగడుగునా ప్రజలు మంత్రికి బ్రహ్మరధం పట్టారు. ఇళ్లపై నుంచి పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులు పట్టి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ ప్రచారంలో మంత్రి వెంట సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణాగౌడ్, కిరణ్మయి, డివిజన్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్, కిషోర్, సత్యనారాయణ, రాజేష్, కోటేశ్వర్‌గౌడ్, అరుణ్‌భట్, షఫీ, సతీష్ తదితరులు ఉన్నారు.



ప్రచారంలో పాల్గొన్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు

## మతసామరస్యానికి ప్రతీక అల్లాపూర్ డివిజన్‌వాసులు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 23, ప్రభాతవార్త :** మతసామరస్యంతో పాటు అభివృద్ధి విషయంలో అల్లాపూర్ డివిజన్ వాసులు సహకరించడం వల్లే సాధ్యపడిందని సమస్యలు పరిష్కారమయ్యాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. అల్లాపూర్ డివిజన్‌లో ముస్లిం సోదరులు, హిందూ సోదరులు మతసామరస్యానికి ప్రతీకంగానిలుస్తూ ఆదర్శంగా ఉన్నారని ఇందుకు కారణం ముఖ్యమంత్రి అవలంభిస్తున్న విధానాలే కారణమన్నారు. అందరం కలిసి మెలసి నేడు తెలంగాణ రాష్ట్రంలో సుఖసంతోషాలతో జీవిస్తున్నామంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. కాంగ్రెస్ బిజెపి ఏనాడు కూడా ప్రజల సంక్షేమం గురించి ఆలోచించిన పాపాన పోలేదని ఎప్పుడూ కులమత రాజకీయాలు తప్ప వారికి ప్రజల అభివృద్ధి, శాంతి భద్రతలు అవసరంలేదని అన్నారు. దానిని పూర్తిగా ప్రక్షాళనచేసి నేడు అద్దాలు లాంటి రోడ్లు వేసి భూగర్భ పైపులైన్‌తో సురక్షిత మంచినీరు అందించి పేదలకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ వంటి సంక్షేమ పథకాలతో నేడు ఆదర్శ నియోజకవర్గంగా మారిందంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీతోనేనని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

## వ్యాయామ ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం**

హైదరాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త: రాష్ట్రంలోని 11వేలప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ అజయ్‌కార్తీక్, ఉపాధ్యక్షులు మహాదేవ్ తదితరులు హాజరై ప్రసంగించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడికి ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయడంతోపాటు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రైవేట్ టీచర్స్‌ను సైతం ఎంపికక చేయాలన్నారు. ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్స్ కొరత వలన్న వ్యాయ విద్యలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో శారీరక మానసిక ఒత్తిడి తట్టుకోలేక విద్యపై ఆసక్తి చూపలేకపోతున్నారన్నారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు మహ్మద్ అబ్దుల్‌సమ్మద్, జార్జ్ ప్రసాద్, పాండు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న నీలిమ

## బీసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**సనత్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ**

**సంజీవరెడ్డి నగర్, నవంబర్ 23, ప్రభాతవార్త :** బీసీల అభివృద్ధి, సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయుడు మధుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో డాక్టర్ కోట నీలిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ బీసీలలో అనేక కులాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రత్యేక కేటాయింపులు చేశారని ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ బిల్లులు బీసీలకు ప్రత్యేక కోట ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని విభాగాల్లో బీసీలకు ప్రత్యేక స్థానం, గుర్తింపు ఉంటుందని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ నీలిమకు బీసీలలోని అన్ని సంఘాలు, వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## అనారోగ్యంతో కనక దుర్గమ్మ దేవాలయం చైర్మన్ కిషన్ మృతి

**పురానాపూల్, నవంబర్ 23 ప్రభాతవార్త:** హరిజన అభ్యుదయ సంఘం సలహాదారు, కనకదుర్గమ్మ దేవాలయం కమిటీ చైర్మన్ ఎం.కిషన్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. పురానాపూల్ స్వామి వివేకనందనగర్ హరిజన అభ్యుదయ సంఘం సలహాదారులుగా, దేవాలయం కమిటీ చైర్మన్‌గా, అయ్యప్పస్వామి పాద యాత్ర దాతగా అయ్యప్ప స్వాములకు, ప్రజలకు,సేవాలను చేశారు. కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఎం.కిషన్‌ను పాతనగరం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త విషయం తెలుసుకున్న చార్మినార్ నియోజకవర్గం మజ్లీస్ అభ్యర్థి మీర్ జుల్ఫకర్ అలీ, పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్, బిఆర్ఎస్ నాయకులు ఎక్కాల ఆనంద్, టిడిపి పొలిట్‌బ్యూరోసభ్యులు ఎం.అరవిందకుమార్‌గౌడ్, చుడీబజార్ హరిజన అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.ధర్మేందర్, డి.వెంకటేష్, హరిజన అభ్యుధ సంఘం ప్రతినిధులు ఎంపి సదానంద్, పి.శ్యామ్‌కుమార్, పి.నాగేష్, ఎంపి. భీష్మా, ప్రముఖ సంఘ సేవకులు ఎ.అర్జున్‌యాదవ్‌తోపాటు బస్తీ వాసులు ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. సామాజిక సేవలను అందించిన మేదరి కిషన్ ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.



శ్రీగురునానక్ దేవ్‌జీ మహరాజ్ 554వ జయంతి సందర్భంగా ఊరేగింపులో పాల్గొన్న సిక్కు సోదర సోదరీమణులు

# కళాకారులను సత్కరించుకోవడమూ కళాసేవే

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**



మహానటుడు నాటకంలో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, నవంబరు 23 ప్రభాతవార్త :** రంగస్థల కళాకారులు ప్రదర్శనలివ్వడంతో ఎంత కష్టంతో కూడుకున్నదో వారి నిజజీవితం కొనసాగడం కూడా అంతకంటే కష్టతరమైనదని, ఎన్నో ఇబ్బందులు సమస్యలతో అతలాకుతలమవుతూ తమ కళావృత్తిని సాగిస్తున్నారని, అలాంటి కళాకారులను సన్మానించుకొని కొంత ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం గొప్ప కళా సామాజిన సేవనేనని నిర్వాహక సంస్థలు ఈపనికి పూనుకోవడం ఎంతో ప్రశంసనీయమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. నేడు రచయితలు నాటకాలు రాయడానికి ముందుకు వస్తుండడం హర్షించ దగ్గ పరిణామమని ఆనందోత్సాహాలను వ్యక్తపరిచారు. సరసిజ థియేటర్ ఫర్ విమెన్, లేకిని రచయిత్రుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో అత్తలూరి విజయలక్ష్మి రచన, కుసుమ సుధాకర్ దర్శకత్వం, ఓరుగల్లు శారదా నాట్య మండలి నిర్వహణలో జరిగిన మహానటుడు నాటక ప్రదర్శన ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు దేవిరెడ్డి రామ కోటేశ్వరరావు, సుద్దాల అశోక్‌తేజ, బి.ఎం.రెడ్డి, శిరోమణి వంశీరామరాజు, అత్తలూరి విజయలక్ష్మి, నస్రీన్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి నాటక ప్రదర్శనను ప్రారంభించి ముందుగా ప్రముఖ రంగస్థల కళాకారులు రజనీ శ్రీకళ, సురభి లలిత, ఎ.కె.శ్రీదేవి, జ్యోతిరాజ్ భీశెట్టి, పొత్తూరి విజయలక్ష్మితోపాటు మహానటుడు నాటక ప్రదర్శనలోని నటీనటులు, దర్శక నిర్మాత, రచయిత సాంకేతిక నిపుణులను ఘనంగా సత్కరించి నగదు బహుమతి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం మహానటుడు నాటకం అద్భుతం ప్రదర్శింపబడి ఆహుతులను అలరించింది.



కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

## సంక్షేమానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్**

**సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 23 ప్రభాతవార్త :** సంక్షేమానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం నుంచి ఖాజాగూడ, నానక్‌రాంగూడ, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, ఎన్‌టిఆర్ నగర్ కాలనీ, లంబాడి తండా, నల్లగండ్ల వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోలో జగదీశ్వర్‌గౌడ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ యాదవ్ పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి మాజీ కౌన్సిలర్ సునీతాప్రభాకర్‌రెడ్డి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా, జగదీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్ కండువాతో ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి మార్కెట్ ప్రాంత పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంగళహారతులతో జగదీశ్వర్‌గౌడ్‌కు స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో ప్రభుత్వపథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భారీ అధరణ లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆధరనే బిఆర్ఎస్ ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను తెలియజేస్తుందన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా మభ్యపెట్టినా ఈ దఫా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తు కోసం బిజెపిని గెలిపించాలి

**- బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి**



ప్రజలకు అభివాదం చేస్తున్న బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

**నార్సింగి, నవంబర్ 23 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజల బంగారు భవిష్యత్తు కోసం బిజెపిని గెలిపించుకోవాలని ఆ పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్, గంధంగూడ,బైరాగిగూడ, శాఖరగుట్ట, గాంధీనగర్ కాలనీ, శివసాయినగర్, సుబ్రహ్మణ్యస్వామి కాలనీలలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగల హారతులు పట్టి విజయీభవ అంటూ దీవించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి చూడండి, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేస్తూ, రాజధాని హైదరాబాద్‌కు ధీటుగా రాజేంద్రనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంపై నాకు పూర్తి అవగాహనఉందని, ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు? వాటిని దూరం చేసేందుకు ఏ శాఖకు వెళ్లాలి? ఎలా అదనపు నిదులు తీసుకురావాలి? అన్న విషయాలపై సమగ్ర నివేదిక తయారు చేశానని తెలిపారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్న సుపరిపాలన, అవినీతిరహితపాలనను రాజేంద్రనగర్ ప్రజలకు అందించేందుకు కష్టపడతానని తోకల పేర్కొన్నారు. ప్రకాశ్‌గౌడ్ అవనీతి, కబ్జాల చిట్టా మొత్తం నా దగ్గర ఉందని, డాక్యుమెంట్లతో సహా నిరూపిస్తానని స్పష్టం చేశారు. మణికొండలో బుధవారం రాత్రి నిర్వహించిన రోడ్‌షో, ప్రచారాలకు సైతం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఎక్కడికెళ్లినా ప్రజలంతా బిజెపి బిజెపి అంటూ ఎగబడుతున్నారని, రాజేంద్రనగర్‌లో ఈ సారి బిఆర్ఎస్‌కు భంగపాటు తప్పదని పేర్కొన్నారు. ఈ రోడ్‌షోలలో బిజెపి సీనియర్ నేతలు మహాలింగంగౌడ్, నరేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, బీరప్ప, మహేష్ యాదవ్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధిని చూసి గెలిపించండి

**- రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్**



రాజేంద్రనగర్‌లో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్న టి.ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, నవంబర్ 23 ప్రభాతవార్త :** పదిహేనేళ్లుగా చేసిన అభివృద్ధిని చూసి భారీ మెజారిటీతో గెలిపించండి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు.గురువారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర దేవాలయం, బుద్వేల్ ఎక్స్‌టెన్షన్, పాత మున్సిపల్ కార్యాలయం, ఎన్‌పిపిటిఐ క్రాస్‌రోడ్డు, ఉప్పరిపల్లి క్రాస్‌రోడ్డు, కోర్టు, ఏజీ కాలనీ, బీరప్ప దేవాలయం, శివరాంపల్లి ప్రాంతాలలో బిఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారంతో పాటు భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు ఇళ్లకు పరిమితమై, సొంత వ్యాపారాలు చేసుకుంటూ ఏనాడు ప్రజల ఇబ్బందులపై పోరాడని నాయకులు ఇప్పుడు వచ్చి ఓట్లు వేయాలని అడుగుతుండడం సిగ్గు చేటన్నారు. అలాంటి వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

**గండిపేట మండలంలో...**

గండిపేట మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్యయాదవ్, మాలతీ నాగరాజు, లతా ప్రేమ్ గౌడ్, అనితావెంకటేష్, సాగర్‌గౌడ్, అస్లాం, గౌషియాఖాజాలు జోరుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. అలాగే నార్సింగి మున్సిపల్ పరిధిలో సీనియర్ నేతలు మల్లేష్ ముదిరాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహా, నాగేష్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెకంటేష్ యాదవ్‌లతో పాటు కౌన్సిలర్లు శివారెడ్డి, అరుణజ్యోతి, ఉషారాణి, సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్ తదితరులు కారు గుర్తుకే ఓట్లేయాలని ఉదయం, సాయంత్రం గడప గడపకు తిరుగుతున్నారు. మణికొండ మున్సిపాలిటీలో రామకృష్ణారెడ్డి, బుద్దోలు శ్రీరాములు తదితరులు ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ జోరుగా ప్రచారం చేస్తున్నారు.

## మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి

-సర్పంచ్ కవితా శేఖర్ గౌడ్



మాల్ గ్రామంలో మహిళలతో కలిసి ప్రచారం చేస్తున్న సర్పంచ్ పడకండి కవిత శేఖర్ గౌడ్

**యాచారం నవంబరు23,ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని మాల్ సర్పంచ్ పడకండి కవితా శేఖర్ గౌడ్ నినాదం చేశారు.మండల పరిధిలోని మాల్ గ్రామంలో సర్పంచ్ వార్డు సభ్యులు నాయకులు,కార్యకర్తలు ,మహిళలతో కలిసి భారీ ఎత్తున పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సామాన్య ప్రజలు మార్పు కోరుతున్నారని అధికార పార్టీలో చేరిన వారు అందరూ నిస్వార్థంతో నిరుపేదల సంక్షేమం కోసమే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్‌పైన ప్రజలు విసిగిపోయారని తెలిపారు.ప్రజలు అంత కాంగ్రెస్ పార్టీవైపు అడుగులు వేస్తున్నారని ఎవ్వరు ఆపలేరని దీమా వ్యక్తం చేశారు.

## ముమ్మరంగా ఓటరు స్లిప్‌ల పంపిణీ



మేడిపల్లిలో వృద్ధులకు ఓటర్ల స్లిప్‌లను పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి

**యాచారం నవంబరు23,ప్రభాతవార్త :**

యాచారం మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు ,ఆశవర్కర్లు వారి పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్‌లను అందజేస్తున్నారు.గురువారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ రాజలక్ష్మి గ్రామంలో ఉన్న ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను అందజేసినట్లు పేర్కొన్నారు.ఓటర్ స్లిప్‌ల ద్వారా పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి చాలా సులభంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ వీటిని తీసుకోవాలని కోరారు.

## అన్నదాన ప్రభువే...శరణం అయ్యప్ప

-మేకగూడ వాసి ఎడ్ల వెంకటేష్ అన్నదానం



అయ్యప్ప దేవాలయంలో అన్నదానంలో పాల్గొన్న స్వాములు

**నందిగామ నవంబరు23,ప్రభాతవార్త :**

నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మేకగూడ గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటేష్ స్వాములకు అన్నదానం చేశారు.అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అన్నదాన ప్రభువు ఎడ్ల వెంకటేష్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి కరుణ,కృప,కటాక్షాలుండాలని ఆలయ నిర్వాహకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చించోటీ కృష్ణ గౌడ్,బి.జంగయ్య గౌడ్,గురుస్వామి కావలి ప్రభాకర్,సుబ్బు,ఎడ్ల గోపాల్,శేఖర్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లిళ్లకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం



పెళ్లి కూతురికి ఆర్థిక సహాయం అందజేస్తున్న జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్

**కడ్తాల్,నవంబరు 23 ప్రభాతవార్త :**

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు తన కుటుంబ సభ్యునిలా తన ఉదార స్వభావం చాటుకుంటోంది. తనకు తెలిసినంత ఆర్థిక సహాయం అందిస్తోంది. కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోడుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పిల్లిగుండు తండాకు చెందిన ఇద్దరి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించింది. సభావత్ సేవ్య బీజ దంపతుల కూతురు రాజేశ్వరి వివాహానికి 10116 ఆర్థిక సాయం అందించగా ఇదే తండాకు చెందిన రామావత్ కిషన్, బాష్మి దంపతుల కూతురు శిరీష వివాహానికి రూ.10116 ఆర్థిక సహాయాన్ని జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ చేతుల మీదుగా అందించారు. రెండు కుటుంబాలకు కలిసి మొత్తం రూ. 20,232 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, ఉపసర్పంచ్ శ్రీను, గ్రామ కమిటి అధ్యక్షుడు రాజు, నాయకులు గణేష్, రాజు, సేవ్య, నరేష్‌కుమార్, శ్రీను, ఇర్షాద్, వాసు, నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ గారడి మాటలు నమ్మొద్దు : ఎంపిటిసి ఆశోక్

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

కేసీఆర్ గారడి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని షాబాద్ ఎంపీటీసీ ఆశోక్ అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వక రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనను ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంగలి శివకుమార్, వార్డు సభ్యులు గౌరేశ్వర్, రాజు, గౌతమ్, మల్లేష్, నాయకులు దండు రాహుల్, తమ్మలి రవీందర్, మల్లేష్, సత్తయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.



ప్రచారం చేస్తున్న ఎంపిటిసి ఆశోక్, కాంగ్రెస్ నాయకులు

# అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి : మనోహార్‌రెడ్డి




కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన సంఘం ప్రతినిధులు

**తాండూరు, నవంబరు 23, ప్రభాతవార్త :**

అన్ని వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరులో జమాతే ఇస్లామి హింద్ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు సయ్యద్ ముబ్బషీర్ ఆద్వర్యంలో సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి మనోహార్‌రెడ్డికి మద్దతు తెలిపారు. తాండూరులో విద్యారంగ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీ, వైద్య సమస్యలతో పాటు ముస్లింలకు రాజకీయ సాధికారత కల్పించాలనే డిమాండ్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహార్‌రెడ్డికి జమాతే ఇస్లామి హింద్ ఆద్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంస్థ సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, అబ్దుల్ రావూఫ్, మసూద్, అబ్దుల్ ఖవి, వనపర్తి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాజాపాష, ఎంపీజే జిల్లా అధ్యక్షులు ఫహీం ఖాన్, అబ్దుల్ రహీం, మహమ్మద్ లయాఖ్ అలీ, అతీక్ అహమ్మద్, నజీర్ అహమ్మద్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

**యాలాల మండలంలో :**

యాలాల మండలంలోని సంగెం, హజీపూర్, కిష్టాపూర్, యాలాల, గోరెపల్లి, విశ్వనాథ్‌పూర్, దేవనుర్ గ్రామాలలో డీసీసీబి ఛైర్మెన్, తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజలు మనోహార్‌రెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీని అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ సురేందర్‌రెడ్డి,హనుమంతు, నర్సి రెడ్డి, భీమయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజోత్సవం



ఎదులాబాద్‌లో అయ్యప్పపడిపూజలో పదునెట్టాంబడి కర్పూరహారతులు వెలిగిస్తున్న నర్సింహ్మా తదితరులు



పూజలో పాల్గొన్న అయ్యప్ప దీక్షాపరులు

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో గురువారవ శ్రీఅయ్యప్పస్వామి మహాపడి ఘనంగా నిర్వహించారు. రామాలయ ం సమీపంలో పూస నర్సింహ్మాస్వామి 18 వ పడిపూజను జరిపారు. గురుస్వామి బర్ల అంజనేయులు ఆధ్వర్యంలో స్వామి పడిపూజా మహోత్సవం వైభవంగా జరిపారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై అయ్యప్పస్వామి వివిధ రకాల పూలతో ముస్తాబు చేశారు. అయ్యప్ప మాలధారులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో వచ్చి స్వామిపూజలో పాల్గొన్నారు. అయ్యప్ప శరణుఘోషతో పరిసర ప్రాంతమంతా మారుమోగిపోయింది. స్వామి పంచామృతంతో అభిషేకం చేసి, నైవేద్యం, పలు రకాల ఫలాలు సమర్పించారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. పదునెట్టాంబడి 18 మెట్లపై శరణుఘోష మధ్య కర్పూరహారతులను వెలిగించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు శ్రీనివాస్, మాచర్ల పాండు, రాచకట్ల కృష్ణ, నర్సింహ్మ, డబ్బా నర్సింగ్‌రావు, గాజుల సంతోష్, రాఘవేందర్, పూస నరేందర్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

-ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి పిలుపు



చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన బీం భరత్‌ని గెలిపించాలని ముడిమ్యాల గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ల, నవంబర్ 23, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి చేందిందని, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం ముడిమ్యాల గ్రామంలో ఇంటింటికి తిరిగుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన బీంభరత్‌కు ఓటు వెయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి మాట్లాడతూ గతంలో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వ హయంలోనే బుణ పాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంపించి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందన్నారు. రైతు బందు పేరుతో రైతులను మోసం బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.చేవెళ్లలో ఎం అభివృద్ధి జరుగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల ఎంపిటిసి సూర్యాపేట స్వరూప లక్ష్మయ్యగౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ కోరే సువర్ణ సంఘమేశ్వర్, జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఉప సర్పంచ్ గోనే సుజాత మాధవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఊరడి సంజీవ, ఓబిసి సెల్ మండల అద్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సెల్ అద్యక్షుడు ఎండి వాజీద్, వార్డు మెంబర్‌లు బ్యాగరి శివకుమార్, మల్లని సతీష్‌గౌడ్, కోరే రాజేకుమార్, గోనే జంగారెడ్డి, కావాలి శ్రీశైలం, ఎండి ఖాజామొయినుద్దీన్, జి. రమేష్, బూత్ కమిటి అద్యఓఉడు కోరే మల్లప్ప, మల్లని శంకర్‌గౌడ్ పాల్గోన్నారు.

# ప్రమాదకరంగా మారిన ఆర్అండ్‌బి బిటి రోడ్డు

**-శామీర్‌పేట-బాబగూడ గ్రామాల మధ్య బిటి రోడ్డు దుస్థితి**

**-రోడ్డు మధ్యలో గుంత ఏర్పడి నెలలు గడుస్తున్నా పట్టించుకోని వైనం**

**-వర్షాలతో రోడ్డుకు పక్కన బిటి రోడ్డు విరిగి ప్రమాదాన్ని పొంచి ఉన్న పరిస్థితి**



శామీర్‌పేట-బాబగూడ గ్రామాల మధ్య ఆర్అండ్‌బి బిటి రోడ్డుకు కందకం గుంతపై పొదలు వేసి ఉండి ప్రమాదాన్ని పొంచి ఉన్న దృశ్యం



శామీర్‌పేట-బాబగూడ గ్రామాల బిటి రోడ్డుకు వర్షాలతో సైడ్‌లో విరిగిపోయి రోడ్డు ప్రమాదకరంగ మారిన దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 23, ప్రభాతవార్త**

శామీర్‌పేట-బాబగూడ గ్రామాల మధ్య గల ఆర్అండ్‌బి బిటి రోడ్డుకు రోడ్డు మధ్యలో కందకంగ గుంత ఏర్పడి ప్రమాదకరంగ మారింది. కొన్ని నెలల క్రితం కురిసిన భారీ వర్షాలతోనూ అదే బిటి రోడ్డుకు సైడ్‌లో కొంత దూరం విరిగి లోయగా ఏర్పడి ప్రమాదరంగ ఈ రోడ్డు మారింది. ఆర్అండ్‌బి అధికారులు, ప్రజాప్రతినిధులు కూడ ఈ రోడ్డు ద్వారా రాకపోకలు నిర్వహిస్తున్నా పట్టించుకోవటం లేదని, ఈ రోడ్డు గుంతతో ప్రమాదాన్ని పొంచి ఉందని రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆ గుంత ప్రమాదకరంగ ఉండటంతో కంపతో ఆ గుంతపై వేశారని, వేగంగ వచ్చే వాహనాలకు ప్రమాదాన్ని పొంచి ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. శామీర్‌పేట-బాబగూడ గ్రామాల మధ్య గల కొండయిబాయి వద్ద రోడ్డుకు కందకంగ (గుంత) ఏర్పడటం, అదే విధంగ రోడ్డుకు పక్కన రోడ్డు వర్షాలతో విరిగిపోయి కూడ ప్రమాదకరంగ మారిందని పలువురు వాపోతున్నారు. ఇటీవల వర్షాలతో రోడ్డు దెబ్బతిన్నప్పటికీ కందకం ఏర్పడినప్పటికీ ప్రమాదాలు పొంచి ఉన్నా పట్టించుకోకపోవటం దారుణమని పలువురు వాహనదారులు, ప్రజలు కూడ విమర్శిస్తున్నారు. ఈ రోడ్డు ద్వారా శామీర్‌పేట, బాబగూడ, బొమ్మరాసిపేట్, పొన్నాల్, అద్రాస్‌పల్లి, ఎల్లగూడెం, ఉద్దెమర్రి, కేశ్వాపూర్ గ్రామాల ప్రజలు, ఇతర గ్రామాల వారు కూడ ఈ రోడ్డు ద్వారా రాకపోకలు నిర్వహించటం జరుగుతుంది. ఆర్టీసి బస్సులు, ప్రైవేట్ వాహనాల రాకపోకలు కూడ కొనసాగటం జరుగుతుంది. శామీర్‌పేట నుంచి ఉద్దెమర్రికి, కేశ్వాపూర్ గ్రామాలకు వెళ్లె రోడ్డు కావటంతో వాహనాలు కూడ నిత్యం రాకపోకలు అధికంగానే ఉంటాయని అన్నారు. ఆర్అండ్‌బి అధికారులు దెబ్బతిన్న రోడ్డును కందకం,గుంతను, విరిగిపోయిన రోడ్డును పరిశీలించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని, ప్రమాదాల బారిన వాహనదారులు, ప్రజలు పడకుండ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ రోడ్డు ద్వారా రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి కూడ పలు సార్లు గ్రామాలకు కార్యక్రమాల్లో పాల్గొనటానికి రాకపోకలు నిర్వహించినా పట్టించుకోలేదని, కనీసం మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్యలు స్పందించి ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి వెంటనే ఈ ఆర్అండ్‌బి రోడ్డును మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వాహనదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండ ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి అధికారులు పర్యటించి పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## డీసీసీ అధ్యక్షుడిగా హరివర్ధన్‌రెడ్డి నియామకం పట్ల హర్షం

-సన్మానించిన సర్పంచ్ గోపాల్‌రెడ్డి



మేడ్చల్ డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన హరివర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఘణాపూర్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

మేడ్చల్ డీసీసీ అధ్యక్షులుగా సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి నియమితులు కావడంతో ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు హరివర్ధన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పూలదండ, శాలువాలతో హరివర్ధన్‌రెడ్డిని సన్మానించి అభినందనలు తెలియజేశారు. హరివర్ధన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం ఆయనకు మేడ్చల్ జిల్లా బాధ్యతలు అప్పగించిందని సర్పంచ్ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. హరివర్ధన్‌రెడ్డి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్,మండల నాయకులు వేముల గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

## చేవెళ్ళ బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలి

-దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా పిలుపు



దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన దామరిగిద్ద గ్రామ యువకులు

**చేవెళ్ళ, నవంబర్ 23, ప్రభాతవార్త**

చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యను గెలిపించాలని దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా పిలుపునిచ్చారు.గురవారం చేవెళ్ళ మండలం దామరిగిద్ద గ్రామానికి చేందిన సుమారు 50 యువకులు పెద్ద ఎత్తున చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి, మాజీ ఎంపిపి మంగళి బాల్‌రాజ్,మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్దం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చేవెళ్ల నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ధి చేసిన ఘనత కాలే యాదయ్యకు మాత్రమే దక్కిందన్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలే యాదయ్యకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను అందిస్తూ ప్రజల సంక్షేమమే ద్యేయంగా పాటు పడుతున్న ప్రభుత్వంను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బేగరి అనిల్, ఏర్పుల అంజయ్య, డప్పు రాజు, బోద రవి, ఖానాపూరం మహేందర్, ఖానాపూరం శ్రీకాంత్, బోడ నవీన్, బోడ నర్సింలు, బోడ ప్రకాష్, బోడ ప్రసాద్, ఖానాపూరం అశోక్, బోడ శేఖర్, ఖానాపూరన సత్తయ్య, బోడ సునిల్, బేగరి దేవా, బేగరి రాజు, సోలోమన్, జెజె ప్రశాంత్, జెజె యాదగిరి,బేగరి మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

## వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం



ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో వర్షంలో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

కాంగ్రెస్‌పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీల్లో గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. వర్షంలో కూడా ఆయన కాలనీల్లో తిరుగుతూ మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మల్లారెడ్డి అసమర్థపాలన చేసి నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ నిధులు కేటాయించకుండా సొంత నిధులతో పనులు చేస్తున్నట్లు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేస్తుందని హస్తం గుర్తుకు ఓటు వేసి వజ్రేశ్‌యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని యాదగిరియాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, బర్ల సహదేవ్, పేరా రమేశ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దిర్సంపల్లిని మండల కేంద్రం చేయాలని గ్రామస్తుల ధర్నా



రోడ్డుపై దర్నా చేస్తున్న దిర్సంపల్లి గ్రామస్తులు

**దోమ.నవంబర్ 23 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని గ్రామస్తులు గురవారం రోడ్డుపై బైటాయించి రాజకీయాలకు అతీతంగా ముకుమ్మడిగా ధర్నా చేశారు.బుధవారం పర్గిలో జరిగిన ప్రజాఆశిర్వాద సభలో ముఖ్యమంత్రి కేసిఆర్ హజరై ప్రసంగించారు.ఈ సమావేశంలో పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పర్గి నియోజకవర్గంకు సంబందించిన సమస్యలలో భాగంగా దోమ మండలములోని దాదాపూర్ గ్రామాన్ని మండల కేంద్రముగా చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి బహిరంగ సభలో విన్నవించారు.దింతో ఆగ్రహించిన దిర్సంపల్లి గ్రామస్తులు మాగ్రామము పెద్దది అని మాగ్రామము చుట్టు గ్రామాలు ఎక్కువగా ఉన్నాయని దిర్సంపల్లి గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని అన్ని పార్టీల నాయకులు గ్రామస్తులు రోడ్డుపై బైటాయించి దర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, యువజనసంఘాలు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## ప్రజలకు అవగాహన



ముద్విన్ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డిసిపి జి. నరసింహారెడ్డి

**కడ్తాల్, నవంబరు 23 ప్రభాతవార్త :**

ఎన్నికల సందర్భంగా కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్, చరికొండ గ్రామాలలో ఓటర్ల సమావేశాన్ని ఉద్దేశించి అడిషనల్ డిసిపి క్రైమ్స్ జి. నరసింహారెడ్డి మాట్లా డుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని వారన్నారు. ఎవరైనా వాట్సాప్ ద్వారా రెచ్చ గొట్టే పోస్టులు పెట్టినట్లయితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు. కార్యక్రమంలో కడ్తాల్ ఇన్స్‌పెక్టర్ ఎస్. శివప్రసాద్, ఎస్సై హరిశంకర్‌గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## స్ట్రాంగ్ రూమ్ ఆవరణలో గట్టి నిఘా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**పరిగి నవంబరు23,ప్రభాతవార్త :** ఈవీఎం,వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూమ్ ఆవరణలోకి ఎవరూ రాకుండా గట్టి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం పరిగి పట్టణ కేంద్రంలో మినీ స్టేడియంలోని ఈవీఎం,వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఈవీఎం,వివిప్యాట్స్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసిఐఎల్ ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు. గుర్తింపు కార్డులు లేకుండా ఎవరిని స్ట్రాంగ్ రూమ్‌లోకి అనుమతించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు.కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్స్ సందర్శనలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్,ఈవీఎం నోడల్ అధికారి పురుషోత్తంలు ఉన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలు



**తాండూరు టౌన్ నవంబరు23,ప్రభాతవార్త :** ఓం నమో వెంకటేశాయ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరులోని శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ హైస్కూల్‌లో భగవద్గీత కంఠస్థ పోటీలను డిసెంబర్ 8న నిర్వహిస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు.గురువారం నేతాజీ గురుదేవ్ గురుకుల్ హైస్కూల్‌లో భగవద్గీత కంఠస్థ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...సంపూర్ణ భగవద్గీత 700 శ్లోకాలు నేర్చుకున్న వాళ్లకి కూడా 18 సంవత్సరాలలోపు వారికి జూనియర్ గ్రూపు,18 సంవత్సరాలపైన వయస్సు వారికి సీనియర్ గ్రూప్ గాను పోటీలు నిర్వహిస్తామని ప్రతి విభాగంలో ప్రథమ ,ద్వితీయ ,తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.డిసెంబర్ 8న పోటీల అనంతరం బహుమతులు ప్రధాన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచారం పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్,నేతాజీ గురుదేవ్ గురుకుల్ హైస్కూల్ ప్రిన్సిపల్ శివ లీల ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన



**పరిగి నవంబరు23,ప్రభాతవార్త :** ఓటు అంటే అది భావితరానికి మలుపుబాట అని తెలంగాణ సాంస్కృతిక జిల్లా కోఆర్డినేటర్ విజయ లక్ష్మీ గళం విప్పి పాట రూపంలో ఓటర్లకు అవగాహన కల్పించారు.గురువారం పరిగి మున్సిపల్ కేంద్రంలోని 7వ.వార్డు బహార్‌పేట్ వీధిలో ఓటు దాని ప్రాముఖ్యత గురించి తమ ఆటపాటల ద్వారా సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి సంజీవ,భిక్షపతి,శ్రీనివాస్,వెంకట్రాములు,అర్చన,సైదమ్మ,సంధ్యం, అనుబాయ్,పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి



ఎన్నికల ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని రుద్రారం, దేవునిగడ్డ, షాబాద్ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలేనని అందుకే బీజేపీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిరని ఒక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛ భారత్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు మాణెయ్య, విజయ్, నారాయణ, గోవర్దన్, మహేష్, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుంది

**బంట్వారం,నవంబరు 23, (ప్రభాతవార్త)** రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుస్తుంది...ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని మాజీ సర్పంచ్ మొగులయ్య ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని తొరుమామిడి గ్రామంలో కాంగ్రెస్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యాభై యెళ్ళుగా ఈ దేశంలో మౌళిక సదుపాయాలు కల్పించి, ఎంతగానో అభివృద్ది చేసిందన్నారు. ఇప్పుడు సైతం ప్రతి నిరుపేదలను అభివృద్ది చేయాలన్న కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలియచేశారు. ఆరు గ్యారంటీలైన అభయ హస్తం, ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యునిట్ల ఉచిత విద్యుత్ లాంటివి అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు వీరేశం, పంది వెంకటయ్య, సుదర్శన్, మున్నాబాయ్ తదితరులు పాన్గోన్నారు.



తొరుమామిడిలో కాంగ్రెస్ ఇంటింట ప్రచారంలో నాయకులు

# యాదవులను అన్ని విధాల ఆదుకుంటాం

### - కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి

**తాండూరు, నవంబరు 23, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో యాదవులు అందరు ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని విధాల ఆదుకుంటామని తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం తాండూరులో కురుమ, యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పెద్ద ఎత్తున యుదవ, కురుమ సంఘం సభ్యులు పాల్గొని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహార్‌రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా మనోమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సారి ఆశీర్వదించి గెలిపిస్తే తాండూరు ప్రాంతాన్ని అందరు గర్వించేలా అబివృద్ధి చేసిచూపిస్తామని తెలిపారు. తాండూరులో తిష్టవేసిన ప్రమాదకర శక్తులను ఓటు అనే ఆయుదంతో బుద్ధి చెప్పి తరిమి కొట్టాలని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా పనిచేస్తానని హామి ఇచ్చారు. తాండూరు ప్రాంతంలో సుమారు 10వేల మంది యువతీ, యువకులకు ఉపాధి కల్పించడం కోసం పారిశ్రామిక హాబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. నాగరిక సమాజానికి కావలసిన అన్ని వసతుల కల్పనే లక్ష్యంగా పాలన చేస్తానని తెలిపారు. ఎన్నికల సందర్బంగా కురుమ సంఘం స్వచ్ఛందంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సక్సెస్ కావడంతో కాంగ్రెస్ నాయకుల్లో మరింత జోష్ నెలకొంది. మరోవైపు తాండూరు నియోజకవర్గ పరిధిలో యాలాల మండలం అగ్గనూర్, తాండూరు మండలం మైసమ్మ తండా, పెద్దెముల్ మండలం ఆత్కూర్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారా సింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమర్, మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, వివిద మండలాల సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



మనోహార్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న సంఘం ప్రతినిధులు.

# ఆరు గ్యారంటీలపైనే తొలి సంతకం

### -వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్



చిన్నారిని పలకిరిస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూర్ నవంబరు23,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం 6 గ్యారంటీలపైనే అని వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగ్‌సాన్‌పల్లి,తరిగోపుల,మైలారం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మోసపూరితమైన మాటలు చెప్తూ పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కెసిఆర్‌ను గద్దదించాలన్నారు.కెసిఆర్ చెబుతున్న మాయమాటలను నమ్మి ప్రజలు మళ్లీ మోసపోవద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మోజీర్టతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,సీనియర్ నాయకుడు రాంరెడ్డి,గ్రామాల కార్యకర్తలు,పాల్గొన్నారు.

# పేదలాందరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం : వజ్రేశ్ యాదవ్

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు లేని పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి, పోచారం, అన్నోజిగూడ, యంనంపేట్ తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం కార్నర్ సభలు జరిగాయి. కాంగ్రెస్ అభ్యర్థితో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌లు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థికి మహిళలు స్వాగతం పలికి నుదుట తిలకం దిద్ది హారతి పట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టిన మూడు నెలలలోపే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిందని, బీఆర్ఎస్ ఇస్తామన్నా 12 శాతం రిజర్వేషన్లు ఎమైందని ప్రశ్నించారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్‌కార్డులు ఇస్తామని, ఆటో కార్మికులకు ఎడాదికి 12 వేల నగదు ఇస్తామని నదవ తరగతి పాసైన ఆడకూతురికి విద్యుత్ స్కూటీ పంపిణీ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి పాలన అంతమొందించడానికి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో రాష్ట్ర పార్టీ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మెట్టు నర్సింహా రెడ్డి, బి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పోచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్‌కు నుదుట తిలకం దిద్దుతున్న మహిళలు

# వర్గీకరణకు మద్దతు తెలపని పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదు

### -గోడపత్రిక ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ నేతలు



గోడపత్రికను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

**మొయినాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త:** వర్గీకరణకు మద్దతు తెలుపని ఏ రాజకీయ పార్టీలకు మాదిగల ఓటు అడిగే నైతిక హక్కు లేదని, తమ మద్దతు బిజెపికేనని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ, మాదిగ రాష్ట్ర నాయకులు వనం నరసింహ, శంకరరావు మాదిగ, చేవెళ్ల అసెంబ్లీ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ స్పష్టం చేశారు. మాదిగలంతా బిజెపికే మద్దతు ఇవ్వాలంటూ గురువారం గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు మాదిగలకు కేటాయించిన పార్టీ బిజెపి అని అన్నారు. వర్గీకరణకు పూర్తి మద్దతు ఇచ్చిన బిజెపి పార్టీకే మాదిగలంతా మద్దతు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఇచ్చినపిలుపును తూచా తప్పకుండా మాదిగలు పాటించాలని కోరారు. అదేవిధంగా ఏడుగురితో కూడిన సిట్టింగ్ జడ్జిలతో కమిటీని నియమించి వర్గీకరణకు మద్దతు పలికిన బిజెపికి మాదిగలంతా మద్దతు ఇవ్వాలని మందకృష్ణ పిలుపునిచ్చారని వారు అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ రత్నంకు తమ మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేతల శివకుమార్, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మదిమూల లక్ష్మయ్య మాదిగ, రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు భానుప్రసాద్ మాదిగ, ఎమ్మెస్పీ అధ్యక్షుడు కొండిగారి మహేందర్ మాదిగ, మండల కన్వీనర్ ఊరేట ప్రవీణ్ కుమార్, చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ కార్యదర్శి పాల మహేందర్ మాదిగ, చేవెళ్ల నియోజకవర్గం ఎంఎస్ఎఫ్ నాయకులు బిచ్చగొల్ల రమేష్, కొందరు పురుషోత్తం, బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

**శంకర్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:** బువ్వ పెట్టే బిఆర్ఎస్‌కు ఓటేస్తారా..? కాటేసే కాంగ్రెస్‌కు ఓటేస్తారా..? ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని, అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, చైర్‌పర్సన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్‌కుమార్, సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మండల అధ్యక్షుడు గోపాల్, మున్సిపాలిటీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, సర్పంచ్‌లు సత్యనారాయణ, అనిత సురేందర్‌గౌడ్, ఇందిరా లక్ష్మణ్, దశరథ్, పొడవు శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు మేఘన సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ అశోక్, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, నాయకులు పార్శి బాలకృష్ణ, నర్సింలు, ఉపేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.



పలు గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య

## ఏయూలో 180 మంది విద్యార్థులు రక్తదానం

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఫార్మసీ విభాగం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సహకారంతో నిర్వహించిన శిబిరాన్ని ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశలు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవం-2023లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు, విద్యార్థులు 180 మంది రక్తదానం చేశారు. జూబ్లీహిల్స్ లయన్స్‌క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆరాధ్య రక్తనిధి ప్రతినిధులు దాతల నుంచి 180 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చని వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా రక్తదాతలకు పండ్లు, ఓఆర్ఎస్ అందజేశారు. ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, ఎన్ఎస్ఎస్ ఫార్మసీ విభాగం సమన్వయకర్త డాక్టర్ జి.బాబా శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఏయూలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



ఘటన స్థలాని పరిశీలిస్తున్న ఎస్సై సంతోష్ కుమార్

**ధారూర్ నవంబరు23,ప్రభాతవార్త :** అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల పరిధిలోని కెరెల్లీ గ్రామానికి చెందిన బుడ్డ ఆనందం (36) గ్రామ శివారులో గాలి పోచమ్మ దేవాలయ సమీపంలో రోడ్డు పక్కన అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు



సత్యసాయిబాబా జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ తదితరులు

**కొడంగల్ నవంబర్ 23ప్రభాతవార్త** సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకొని గురువారం కొడంగల్‌లో సత్యసాయి భక్తులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణానికి చెందిన సత్యసాయి భక్తుడు స్దానిక మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ నివాసంలో కుటుంబ సభ్యులు,కాలనీవాసులు సత్యసాయి బాబా జయంతి వేడుకలను నిర్వహించారు.సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు.అనంతరం కాలనీవాసులు భజనలు,సత్యసాయి కీర్తనలను అలపించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్పోర్ట్స్ మాజీ చెర్మేన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి,ఎంఐఎం తాలూకా అద్యక్షులు ఎస్బ్.గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో అవార్డు అందుకున్న రమేష్




ఆవార్డును అందుకుంటున్న రమేష్

**కొడంగల్ నవంబర్ 23ప్రభాతవార్త** కొడంగల్ మండల పరిధిలోని ఖాజా అహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన టి.రమేష్ మార్షల్ ఆర్ట్స్ లో సింగిడీ ఆవార్డును అందుకున్నారు.ఈనెల 21న హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో సింగిడి కల్చరల్ అర్గనైజేషన్ హైద్రాబాద్,తెలంగాణా సాంస్కృతి వారి సంయుక్త అద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రమేష్ సింగిడి ఆవార్డును అందుకున్నారు.కార్య క్రమానికి ముఖ్య అతిధిగా హజరైన సుచిర్ ఇండియా సీఈఓ లయన్ డాక్టర్ కిరణ్ చేతుల మీదుగా ఆవార్డును అందుకున్నట్లు ఆవార్డు గ్రహిత రమేష్ తెలిపారు.

## బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడుదాం

### -పెద్దేముల్ సొసైటి డైరెక్టర్ నారాయన్‌రెడ్డి



మంబాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, నవంబరు 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని,అందుకు ఆ పార్టీకి చరమగీతం పాడుదామని పెద్దేముల్ సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీ తరపున గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ఇంటింటికి తిరుగుతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి మాట్లాడుతూ హామీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మెనిపెస్టోలో ఆరు గ్యారేంటీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్,మాజీ యంపిటిసి రాజు, నాయకులు మౌలానా, కుర్వ వెంకటయ్య, యేసు, హెచ్, దస్థప్ప,సి,వెంకటయ్య, యాదప్ప, నరేందర్, రాములు, ద్యావరి శివారెడ్డి, తాడి బాలప్ప, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యం



**ఆదిభట్ల నవంబరు23,ప్రభాతవార్త :** కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు ప్రచారం చేస్తున్నారు.ఆదిభట్ల మున్సిపాలిటీలో గల కొంగరకలాన్ గ్రామంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా నాయకులు,కార్యకర్తలు,యువకులు కలిసి బూత్ నెంబర్ 122,123లో గడపగడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దండిగ చక్రి యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్‌పైన ప్రజలందరిలో గౌరవం పెరిగిందని విశేష స్పందన లభిస్తుందని తప్పకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు సాధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల్లేష్,రమేష్,నరసింహ,లింగాల మహేందర్, చింతకుల యాదయ్య,నీల యాదయ్య,నాగేష్ ,రాఘవేందర్,రాజశేఖర్, నవీన్, సురేష్,గోపగల నగేష్,రాము,నరసింహ,ఇతర కార్యకర్తలు,పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

### -షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :** తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం కుమ్మరిగూడ గ్రామానికి చెందిన దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాలంటే చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్రావు, ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, నాయకులు రమేష్‌యాదవ్, అవిలాష్‌గౌడ్, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి తదితరులు ఉన్నారు.



పట్నం అవినాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు